
10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

### శ్రీ మహంకాళీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి



**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 11**

నవరాత్రి ఉత్సవాల లో సందర్భంగా అమ్మవారు శ్రీ మహంకాళీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తుంది. కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ మహంకాళి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళీ దేవి అనుగ్రహం కోసం అనేకమంది భక్తులు అమ్మవారిని సందర్శించుకుంటున్నారు. కాలిక మరియు మహాకాళి నిజానికి భిన్నమైనవి అమ్మవారు రూపభేద అవతారం. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .దర్శించుకున్న భక్తులకు ఆమె కరుణ కురిపిస్తుంది. ఈరోజు అమ్మవారిని దర్శిస్తే మంచి జరుగుతుంది అని భక్తుల నమ్మకం. పూజ కార్యక్రమాలు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారు అందజేశారు.





### పసుపు, కుంకుమలతో సోమశిల

# జలాలకు స్వాగతం



**గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేఇంటూరి**

**రాళ్లపాడు ప్రాజెక్టు లోకి పరుగులు పెడుతున్న గంగమ్మ**


**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

కందుకూరు నియోజకవర్గంలోని రాళ్లపాడు ప్రాజెక్టుకు నెల్లూరు జిల్లా సోమశిల ప్రాజెక్టు నుంచి తరలివస్తున్న గంగమ్మకు పాడిపంటల సమృద్ధిగా పండాలి అంటూ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పసుపు కుంకుమ పూలు,చీర సమర్పించారు. కొబ్బరికాయ కొట్టి మంగళ హారతి ఇచ్చి స్వాగతం పలికారు. కందుకూరు ప్రాంతానికి సోమశిల ప్రాజెక్టు నుంచి రావలసిన నీటిని సోమశిల ఉత్తర కాలువ ద్వారా విడుదల చేశారు. ఆ నీరు మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, ఏఎస్ పేట, కలిగిరి, కొండాపురం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుకుంది. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక మండల నాయకులు, రైతులతో కలిసి ఉత్తర కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి పెన్నమ్మకు మంగళహారతి ఇచ్చారు. నీరు నిరంతరాయంగా సరఫరా జరిగి నియోజకవర్గం పాడిపంటలతో సస్యశ్యామలం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, ముఖ్యంగా నీటిపారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా మంత్రి పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు నుంచి మన రాళ్లపాడు రిజర్వాయర్ రావలసిన 1.5 టిఎంసి నీటిని విడుదల చేయడానికి కృషి చేశారని తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టు కాలువ మరమ్మత్తులకు, గేట్లు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 35 లక్షల రూపాయలు విడుదల చేశారని తెలిపారు. కాలువలలో పూడికలు తొలగించి నీరు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం అక్కడినుంచి కొండాపురం మండలం జిర్రావారిపాలెం వద్ద సోమశిల ఉత్తర కాలవ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహించే కాలువను పరిశీలించారు. అక్కడక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించారు. చిన్నపాటి బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన రాళ్లపాడు రిజర్వాయర్ కు చేరే విధంగా కృషి చేస్తానని ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో మాట్లాడి ఇద్దరం కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు బొల్లినేని రమణయ్య, మద్దెల రామారావు, ఆడపా రంగయ్య, షేక్ నాయబ్ రసూల్, గొర్రెపాటి సాంబయ్య, సోంపల్లి మనోహర్ మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### గిద్దలూరు నియోజకవర్గంలో దసరాలో

# దొంగల తడాఖా..?

**గిద్దలూరు నియోజకవర్గ పోలీసులకు చాలెంజ్గా మారిన దొంగల ముఠా...?**



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 11**

గత రెండు,మూడు రోజులుగా దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ దొంగతనాలకు పాల్పడు తున్నారు దీంతో ప్రజలు బెంబే లెత్తి పోతున్నారు.
కొమరోలు మండలంలో ఒక దొంగతనము , గిద్దలూరు మండలంలోని రెండు ఇండ్లలో దొంగతనము ఒకే రోజు చోటు చేసుకున్నాయి. గిద్దలూరు నియోజకవర్గంలో గత నెల రోజుల నుండి వరుస దొంగతనాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి , దీంతో ఒక దొంగల ముఠా గిద్దలూరు నియోజకవర్గంలో స్థిరపడ్డది అనడానికి ఈ దొంగతనా లే నిదర్శనం అని ప్రజలు అంటున్నారు గిద్దలూరు నియోజకవర్గంలో అర్ధవీడు ,కొమరోలు ,రాచర్ల బేస్తవారిపేట ,కంబం, గిద్దలూరు మండలాలు ఉన్నాయి పోలీస్ వారి కళ్ళు కప్పి తిరుగుతున్న దొంగలు ఒక మండలం పోతే ఇంకో మండలం లో చోరీకి పాల్పడుతున్నారు. గత నెల రోజుల నుండి మండలంలో రోజుకు ఒకటి చొప్పున దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి దొంగతనాలు జరిగినప్పుడు క్లోస్ టీము లు , డాగ్ స్క్వాడ్లు హడావిడి తప్ప ఒక్క దొంగతనం కేసు చేదించ లేదనే విమర్శలు వెల్లు ఎత్తుతున్నాయి,, మొదట దోపిడీ దొంగలు దేవాలయా లను ఆందు లో హండీలను టార్గెట్ చేశారు ప్రతి మండలంలో ఏదో ఒక ఆలయంలో దొంగతనము జరుగుతూనే ఉంది. కానీ కొంతమంది పోలీస్ స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేస్తున్నారు మరి కొంతమంది స్టేషన్కు వెళ్తే కేసులు కోర్టులు ఎందుకు అని సర్దుకుంటున్నారు అని అంటున్నారు. దసరా పండగ కి ఊరికి వెళ్లాలన్న ఈ దొంగల దెబ్బతో ఇంటికి తాళం వేయాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఏది ఏమైనా ఈ వరుస దొంగతనాలు పోలీసులకు చాలెంజ్ గా మారాయని చెప్పక తప్పదు.

# పని చెయ్యని నిఘా నేత్రాలు

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 11**

మండల కేంద్రమైన కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లోనీ సిసి కెమెరాలు పని చెయ్యట్లేదనీ స్థానికులు తెలియచేశారు.బస్టాండ్ కూడలిలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు,దొంగతనాలు జరిగినా లేదా రోడ్డు ప్రమాద కారకులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కెమెరాలు పని చెయ్యకపోయినా అధికారులు గాలికొదిలేసారనే విమర్శలు వినిపిస్తున్నాయి.సుమారుగా సంవత్సర కాలం నుండి బస్టాండ్ సెంటర్లోనీ సిసి కెమెరాలు పని చేయట్లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద కారకులను,దొంగలను గుర్తించే సిసి కెమేరాలను వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



# లోకేష్‌ను కలిసిన ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

విజయవాడ ఉండవల్లిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారిని కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు కలిసి నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని లోకేష్ ని కోరారు. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కందుకూరు నియోజకవర్గంలోని పలువురు దాతలు అందించిన 4,65,726 రూపాయల విరాళాన్ని లోకేష్ కి నాగేశ్వరరావు అందజేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**మూడు రోజుల్లో360 మంది పాల్గొంటారు**

**ప్రతిభ కనబరిచిన వారికి స్టేట్ టీంలో ఆడే అవకాశం**

**టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన డి జె**

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 11**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2024 టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం ఒంగోలు మినీ స్టేడియంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు.ఈనెల 11,12,13 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ఈ ఆటల పోటీలను ప్రకాశం జిల్లా ప్రసిడెంట్ ప్రియా (ఏడి టిటిఏ)ఆధ్వర్యంలో దామచర్ల జనార్ధన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని టేబుల్ టెన్నిస్ ఆటలను అట్టహాసంగా ప్రారంభించారు,క్రీడాకారులు పాల్గొని, ప్రతిభను చూపించి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు.ఈ పోటీలను ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించడం పట్ల ఎడిటిటిఏ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే జనార్దన్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఏపీ టిటిఏ జనరల్ సెక్రటరీ పి.విశ్వనాధరావు మాట్లాడుతూ ఒంగోలులో ఘనంగా నిర్వహిస్తున్న ఈ టేబుల్ టెన్నిస్ మూడు రోజులు జరిగే పోటీలలో 360మంది ప్లేయర్స్ పాల్గొంటారని తెలిపారు.ఈ క్రీడల నందు ప్రతిభావంతులు వివిధ కేటగిరిల్లో పోటీ పడతారన్నారు.వీరిలో క్వాలిఫై అయినవారిని స్టేట్ టీమ్ కు పంపిస్తారని అన్నారు.అనంతరం ఎడిటిటిఏ చైర్మన్ డా. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా చుట్టు ప్రక్కలవారు ప్లేయర్స్ గా రాణించాలనే వారికీ ఈ పోటీల్లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎడిటిటిఏ ప్రసిడెంట్,ఏజె సొల్యూషన్స్,ఎం డి ప్రియా మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ ఒంగోలులో నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నారు.ముందుగా ఎంతో బిజీ కార్యక్రమలు ఉన్నప్పటికీ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ టేబుల్ టెన్నిస్ ప్రారభ కార్యక్రమంకు విచ్చేసిన టీటీ కోచ్ లకు ఆఫీషియల్స్ కు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్ డిఓ రాజ రాజేశ్వరి,కార్పొరేటర్ వేమూరి మాల్యాద్రి,బండారు సత్యం,ఉపాధ్యక్షులు ఏండి.హాజీరా భేగం, బండారు సెక్రటరీ రవి బాబు, జలీల్ ఇ సీ మెంబర్,రామారావు,నరహరి, జైబీమ్ కిరణ్,వలి తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాశం జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 11: విజయాలను అందించే విజయదశమి సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్మం పై ధర్మం , చెడుపై మంచి సాధించిన విజయం గా విజయదశమి పండుగను భారతీయులందరూ ఎంతో శ్రద్ధ, శక్తులతో పది రోజులపాటు దుర్గాదేవిని నియమ, నిష్ఠలతో పూజించి జరుపుకునే పండుగ దసరా పండుగ. జిల్లా ప్రజలందరికీ ఈ విజయదశమి నుండే విజయాలు పరంపర కొనసాగే విధంగా ఆ శ్రీరాముడి ఆశీస్సులు, కృపా,కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళమిచ్చిన శ్రీ కృష్ణ దేవస్థాన కమిటీ సభ్యులు



గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 11


గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని పట్టణంలోని శ్రీ కృష్ణ దేవస్థానం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వరద బాధితులకు ఆలయ కమిటీ సభ్యుల తరుపున తమ వంతు సహకారంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలు చెక్కు ద్వారా ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు దాతలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని కోరారు , అట్లే అన్న క్యాంటీన్ నిర్వహణకు కూడా దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు బైలడుగు బాలయ్య, బుడతా మధుసూదన్ రావు, నంద్యాల శ్రీనివాసులు, చల్లా రమేష్, మొరస బాల గురవయ్య, యాలగాని వెంకటేశ్వర్లు, దారం గురవయ్య, బోనేని వేణుగోపాల్, ఇరగనబోయిన రవికాంత్, రంపే గంగయ్య, చల్లా రవికాంత్, చల్లా రాజనరసింహ, కుమ్మరి పాండు, చల్లా బాల నరసింహులు, మర్రిబోయిన చంద్రశేఖర్, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు



పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 11

దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని వైకాపా యువ నాయకులు బద్దెల లక్ష్మణ్ రెడ్డి మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.



## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల మహోత్సవములు

దొనకొండ అక్టోబర్ 11 పెన్ పవర్

మండల కేంద్రంలో మూడు కూడలి అడ్డరోడ్డు లో శుక్రవారం 9వ రోజు ఆశ్వీయుజ శుద్ధ నవమి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరి మహదేవి శ్రీ మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చారు. శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరునికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం 7 గంటల నుండి పంచామృత అభిషేకాలు అమ్మవారి అష్టోత్ర శతనామావళి శ్రీకాళికాంబ సప్తశతి సామూహిక కుంకుమార్చనలు ఆయుధ పూజలు భజనలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి సామూహిక పంచ హారతులు ఇచ్చారు మని బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేయగా ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు గంగేంద్రం దానం కవిత దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు. రేపు విజయదశమి సందర్భంగా ఆశ్రమంలో వేంచేసియున్న దేవి దేవతలకు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు శ్రీ లక్ష్మి గణపతి హోమం చండీ హోమాలు నిర్వహించి ,అమ్మవారు రాజరాజేశ్వరిగా జగదీశ్వరిగా దర్శనమిస్తుందని భక్తులు అధిక సంఖ్యలో ఈ దైవ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు అన్నప్రసాదం స్వీకరించి దైవనుగ్రహానికి పాత్రులు కాగలరని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు.



## వైభవంగా పోలేరమ్మ సన్నిధిలో పూర్ణాహుతి





కనిగిరి అర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 11

పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీశ్రీశ్రీ దొంతులమ్మ ఆలయంలోని పోలేరమ్మ తల్లి సన్నిధిలో శుక్రవారం దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని పూర్ణాహుతిని అత్యంత వైభవంగా నిర్వహించారు. దసరా మహోత్సవాల సందర్భంగా పోలేరమ్మ తల్లికి, దొంతులమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహిం చారు. పోలేరమ్మ తల్లి సన్నిధిలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పలువురు ఉభయ దాతలు పాల్గొని పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో కొలువైయున్న ఆదిదంపతులు పార్వతీ పరమేశ్వరులకు, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వాళ్లకు భక్తులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాద పంపిణీ నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ ముండ్లమూరి మాల కొండయ్య, కొప్పురపు సుబ్బారావు, ఇన్నమూరి సుబ్బారావు, కిషోర్ రెడ్డి, చక్కా కేశవ, సంజీవయ్య తదితరులు పర్యవేక్షించారు.

## గొర్రెల దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

28

దర్శి, పెన్ పవర్ అక్టోబర్ 11

గొర్రెల దొంగతనం కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసిన ముండ్లమూరు పోలీసు వారు గత సంవత్సరం ముండ్లమూరు,దర్శి,బేస్తవారిపేట మరియు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన గొర్రెల దొంగతనం కేసులలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ , ఐపీఎస్ ఆదేశాలతో దర్శి ఎస్ డి పి ఓ బి.లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో దర్శి సీఐ వై.రామారావు స్వీయ నియంత్రణలో ముండ్లమూరు మరియు దర్శిలు వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పై తెలిపిన కేసులలో ముద్దాయిలను పట్టుకోవడానికి శ్రమించి, 10.10.2024న సదరు కేసులలో

1).పెనుగొండ కుళాయప్ప ,గోవిందపల్లి గ్రామం, సిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా.

2)ఎరుకలి చిన్న ఆంజనేయులు మెట్టుపల్లి గ్రామం, అవుకు మండలం,నంద్యాల జిల్లా.

3).దేవరకొండ రమేష్, బనగానపల్లె గ్రామం మరియు మండలం,నంద్యాల జిల్లా.అను ముగ్గురు ముద్దాయిలను ముండ్లమూరు ఎస్.ఐ గారు తమ సిబ్బంది సహాయముతో పులిపాడు గ్రామ శివారులో అరెస్టు చేసి పై కేసులలో దొంగిలించిన గొర్రెల తాలూకా చోరీ సొత్తును




వారి వద్ద నుండి స్వాధీన పరుచుకొని పై ముద్దాయిలను కోర్టు వారి ముందు హాజరు పెట్టడం జరిగింది. పై కేసులలో ముద్దాయిలను పట్టుకొనుటలో విశేష ప్రతిభ కనబరిచిన ముండ్లమూరు ఎస్సై వై.నాగరాజు ని,దర్శి ఎస్.ఐ ఎం మురళి ని వారి సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించినారు.

## 2 వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టిన సంయుక్త సేవా సంస్థ



కావలి :పెన్ పవర్ అక్టోబర్ 11

కావలి పట్టణంలో ఉన్న సంయుక్త సేవా సంస్థ ద్వారా 2 వేల మొక్కలు నాటేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టారు మొదటి విడతగా సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో కావలి పట్టణం బాపూజీ నగర్ లోని కమ్యూనిటీ సెంటర్ నందు 14 మొక్కలు నాటి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు బుర్లా రఘుకుమార్ రెడ్డి, ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ గతంలో సంయుక్త సేవా సంస్థ ద్వారా 1600 మొక్కలు పైగా నాటడం జరిగిందిని తెలిపారు. ఇప్పుడు మరో 2000 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవా సంస్థ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని దీనికి దాతల నుంచి మొక్కల రూపంలో సహాయం కోరుతూ ఉన్నామని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సంయుక్త సేవా సంస్థ తీసుకుంటుందని చెప్పారు. నేడు కమ్యూనిటీ సెంటర్ నందు టెంకాయ,కొండ ఉసిరి,తినే ఉసిరి, బత్తాయి,నిమ్మ,కమలా,చింత చెట్లను నాటడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేథ జూనియర్ కళాశాల డైరెక్టర్ పి జానకి రామ్,బి కె చలపతిరావు,కె చలపతిరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రుద్రకోట ప్రధానోపాధ్యాయులు పాశం శ్రీనివాసులు,జిసుబ్బరామిరెడ్డి, వి ఎన్ రెడ్డి మరియు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

## ఆర్టీసీ పొరుగు సేవల సిబ్బందికి నూతన వస్త్రాల బహుకరణ

కావలి: పెన్ పవర్ అక్టోబర్ 11

విజయదశమి పండుగ సందర్బంగా ఎపియస్ ఆర్టీసీ, కావలి బస్టాండ్ లో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి డిపో మేనేజర్ నూతన వస్త్రాలను వితరణ చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మరియు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ లు తమ స్వంత నిధులతో బస్టాండ్ లో పొరుగు సేవల పారిశుధ్య కార్మికులు మరియు ఇతర



కార్యాలయ సిబ్బంది 15 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. పాతవూరు అయ్యప్ప దేవాలయం నిర్వహణ కమిటీ బాధ్యులు, విశ్రాంత యల్ఐసి అధికారి రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఈ వస్త్రాలను అందజేశారు. ఈ సందర్బంగా డియం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇతర ఉద్యోగుల లాగే పొరుగు సేవలు సిబ్బంది దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని చిరుకానుక అందజేశామని తెలిపారు.

## ప్రకాశం జిల్లా యూ ట్యూబ్ చానెల్ ఓనర్స్ నూతన కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షులు గా కె. వి.సుబ్బారావు







స్టాఫ్ రిపోర్టర్ ప్రకాశం జిల్లా, ఒంగోలు అక్టోబర్ 11

ప్రకాశం జిల్లా యూట్యూబ్ ఛానల్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక దర్శి నగర పంచాయతీ అద్దంకి రోడ్డు రాఘవ ఫంక్షన్ హాల్లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తూము వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు కోటంశెట్టి హనుమంతరావు,జిల్లా అధ్యక్షులుగా కేవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ఎ. రంగస్వామి రెడ్డి, కోశాధికారిగా సోము చౌడారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గా చొప్పరపు నాగేశ్వర రావు,జాయింట్ సెక్రటరీ గా కొలా సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ప్రసన్న కుమార్,ఉప కోశాధికారిగా టి. శ్యామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గా వేమా శివకుమార్, జీ. సురేష్, జే.వెంకట్రావు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో కోర్ కమిటీ సభ్యులు జూపల్లి కోటేశ్వర రావు,పుప్పాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



పెన్ పవర్ పామూరు అక్టోబర్ 11

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత అపరాజిత దేవిగా భక్తులు ఆరాధిస్తారని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా, దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని దారపనేని అన్నారు. పంచ ప్రకృతి మహా స్వరూపాల్లో మొదటిది దుర్గా రూపమని, భవ బంధాలతో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి, మోక్షాన్ని ప్రసాదించే దుర్గామాత కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మవారిని అర్చిస్తే శత్రు పీడనం తొలగిపోయి సర్వాత్ర విజయం ప్రాప్తిస్తుందని అందుకే దసరా పండుగను విజయదశమి గా పిలుస్తారని దారపనేని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబం విజయదశమి పండుగ పర్వదినాన కనకదుర్గ అమ్మవారిని పూజించి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## విజయదశమి శుభాకాంక్షలు

**కోటపాటి జనార్దన్ రావు**



**కందుకూరు పెన్ పవర్ అక్టోబర్ 11**

ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకులు కోటపాటి జనార్దన్ రావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి అంటే విజయానికి ప్రతిక అని, ప్రతి ఒక్కరు కూడా కష్ట సుఖాలను అధిగమించి విజయం వైపు అడుగులేసేలా ఆ దుర్గామాత ఆశీస్సులతో ముందుకు సాగాలని కోటపాటి ఆకాంక్షించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి తన మేధోశక్తితో బాటలు వేస్తూ, ప్రభుత్వాన్ని సుపరిపాలన వైపు ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ శక్తి స్వరూపిని ఆశీస్సులు మెండుగా ఉండాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని, అమ్మవారిని ప్రార్థిస్తూ ప్రతి ఒక్కరికి కోటపాటి జనార్దన్ రావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలపై అమ్మవారి ఆశీసులు ఉండాలి

**వేమిరెడ్డి దంపతులు**



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే విజయదశమి అని, ఈ పర్వదినం సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరియాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. శనివారం దసరా సందర్భంగా జిల్లా ప్రజలకు వేమిరెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిషాసురుడు అనే రాక్షసుడిపై దుర్గా దేవి సాధించిన విజయానికి, రావణుడిపై శ్రీరామ చంద్రుడు సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా జరుపుకొంటారన్నారు. అడ్డంకులను అధిగమించే శక్తిని, ధర్మ మార్గాన్ని అనుసరించే ధైర్యాన్ని, ఆరోగ్యాన్ని, శ్రేయస్సును అందించాలని ఆకాంక్షించారు. మనం చేపట్టే ప్రతి పని విజయవంతం అయ్యేలా అమ్మవారి ఆశీసులు ఉండాలని కోరారు.

## విజయదశమి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు. దుష్ట శిక్షణకు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారం ఎత్తిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని ప్రజలు జరుపుకుంటారని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.




# ప్రజలందరికీ మంచి జరగాలి

### నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

చెడుపై మంచి సాధించిన విజయమే దసరా అని, ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ రోజు ఏ పని తలపెట్టినా విజయవంత మవుతుందన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని, ప్రతి ఇంటా ఆనందాలు నిండాలని, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి, వైభవంగా పూజలు నిర్వహించిన ప్రజలు దసరా పండుగ రోజున రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రం కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, వారి ఆశయం నెరవేరాలని, ప్రజలందరికీ మంచి



# ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచి జరగాలి

### ప్రభుత్వ పెద్దలకు,తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మహిళా విభాగం నేతలు








**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11:**

ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వ సారధి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు తదితరులకు,ఇతర మంత్రులకు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు రాష్ట్ర కాపు బలిజ సంక్షేమ సేన లీగల్ సెల్ ఉపాధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది ఆరిగ ఉమా మహేశ్వరి, నెల్లూరు జిల్లా కాపు బలిజ సంక్షేమ సేన మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు శైలజా నాయుడు, కందుకూరు నియోజక వర్గ కాపు బలిజ సంక్షేమ సేన మహిళా అధ్యక్షురాలు చదలవాడ కామాక్షి నాయుడు తదితరులు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే దసరా అని, ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ రోజు ఏ పని తలపెట్టినా విజయవంత మవుతుందన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని, ప్రతి ఇంటా ఆనందాలు నిండాలని, పాడి పంటలతో, పసిడి రాసులతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గత 9 రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి, వైభవంగా పూజలు నిర్వహించిన ప్రజలు దసరా పండుగ రోజున రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులు రాష్ట్రం కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని, వారి ఆశయం నెరవేరాలని, ప్రజలందరికీ మంచి జరగాలని తెలిపారు. దేశ,విదేశాలలో ఉన్న తెలుగు ప్రజలు ఈ దసరా పండుగ వేడుకలను సంతోషంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని కాపు, బలిజ సంక్షేమ సేన మహిళా విభాగం నేతలు ఆకాంక్షించారు.

## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకి సేవ



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

కందుకూరు గ్రామదేవత ఆదిపరా శక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవ రాత్రుల ఉత్సవాలు ఆలయ ఈవో కృష్ణవేణి ఆధ్వర్యంలోఎంతో వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజు శుక్రవారం మహార్నవమి సందర్భంగా శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి,అమ్మవారి కి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు. ఉభయదాతలు మద్దెల వెంకటేశ్వర్లు ధర్మపత్ని సునీత, కోవూరు మాలకొండయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు ధర్మపత్ని ఈశ్వరమ్మ,పొడపాటి శ్రీనివాసులు ధర్మపత్ని అన్నపూర్ణ,మంచి మధుసూదనాచారి ధర్మపత్ని భార్గవి, నీలిశెట్టి నాగేశ్వరరావు ధర్మపత్ని వరలక్ష్మి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళ వాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్యమండలి వారిచే కోలాటం, పడమటి బలిజ పాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నవ రాత్రులు మహార్నవమి శుక్రవారం రావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో కృష్ణవేణి దగ్గరుండి పర్యవేక్షించారు .ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## విజయదశమి పండుగ శుభాకాంక్షలు

**ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు**



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11:**

చెడుపై సాధించిన విజయమునకు గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అందరికీ ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## విజయదశమి శుభాకాంక్షలు

**బుర్రా మధుసూదన్ యాదవ్**



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు కందుకూరు ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయదుందిభీ మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో కందుకూరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.



## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు..

### జెడ్పీటీసీ ఇంటూరి భారతి



**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 11**

వలేటివారిపాలెం మండల ప్రజలకు జెడ్పీటీసీ ఇంటూరి భారతి, హరిబాబు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత, శ్రీరాముని ఆశీస్సులతో చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి పండుగ అని, ఈ విజయదశమి మండల ప్రజల ప్రతి ఒక్కరి జీవితంలో ఆశ, ధైర్యం, శక్తి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అలహరి సుధాకర్



**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 11**

విజయవాడ లోని ఇంద్రకీలాద్రి కొండమీద వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అలహరి సుధాకర్ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో కావలి నియోజకవర్గం లోని ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఎల్లప్పుడు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరుకుంటున్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




**కావలి :పెన్ పవర్ అక్టోబర్11**

విజయదశమి పండుగ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల కడలి నుండి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమి అని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని, చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బొల్లా నరసింహారావు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 11**

మండల ప్రజలందరికి లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు చేడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నం గా జరుపుకునే పండుగ విజయదశమి అని ఈ విజయదశమి పండుగా ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలి అని సుఖ శాంతులతో అష్ట ఐశ్వరలతో ప్రజలందరు వర్ధిల్లాలి అని బొల్లా నరసింహారావు అకాంక్షించారు.



# కలమే మన ఆయుధం

18,19

**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 11**

త్రిపురాంతకం మండలంలోని తన స్వగ్రామంలోని కంకణాలపల్లి గ్రామంలో ప్రజలు ,విద్యార్థుల మధ్య మంచి సందేశం తో పుట్టినరోజు సందర్భంగా మంచి జ్ఞాపకంలా నిలవాలని తన కంకణాపల్లి గ్రామంలో "మనకోసం మనలాంటి వారి కోసం" కలమే మన జీవితపు ఆయుధం"అనే సభను కరెంటు లేని చీకటిలో.. కురుస్తున్న చిరుజల్లుల వానను సైతం వెనకడుగు వేయకుండా సభను నిర్వహించాడు. ఈ సభలో సమావేశమైన ప్రజానీకంతో విద్యార్థులతో చదువులో భాగమైన కలమే మన జీవితపు ఆయుధమని యువ రచయిత కొమ్ము దానయ్య తెలుపుతూ..ఈ లోకంలో రైతుకి , చేనేతకి, జాలరుకి, డ్రైవర్ కి, ఇలా వృత్తిరీత్యా ఎవరి ఆయుధాలు వారివి. మన ఆయుధం కలం అని ఈ కలం పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన జీవిత స్థితిగతులు, రూపురేఖలు, మన కథను మనం ఇష్టమైన రీతిలో, ఆనందకరమైన స్థితిలో, మార్చుకునేంతవరకు కలం ను వదలకూడదని వదిలేస్తే మన ఉజ్వల భవిష్యత్తుని ఆ రోజే పోగొట్టుకున్నట్టు అని యువ రచయిత కొమ్ము దానయ్య చెబుతూ సముద్రపు అలలులో ఆటుపోట్లు ఉన్నట్టు బాధలు, ఇబ్బందులు, నష్టాలు, దుఃఖాలు, కష్టాలు కన్నీళ్లు మన పేదరికపు జీవితంలో ముడిపడి ఉండక తప్పవని సహనంతో ఎదుర్కొంటూ.. కలంతో రాసే శైలితో, సృజనాత్మకతలతో, ప్రతిభలను కనబరుస్తూ.. ఈ పోటీ ప్రపంచంలో అందరిలా కాకుండా అందరిలో ఒకడిగా తరగతులలో, పరీక్షలలో కలం తో గొప్ప విజయాలు సాధించాలని, ఎగిసిపడే నిప్పు రవ్వల కలం యొక్క విలువను తెలిపే నినాదాలతో ఈ విధంగా అందరిలో తెలపసాగాడు. 1. కలమే మన జీవితపు ఆయుధం 2.కలం మన జీవిత విజయానికి గొప్ప వరం3. కలం మన బంగారు భవిష్యత్తుకు ప్రశ్నించే గళం 4. పరిస్థితులు ఎలా ఉన్నా కలం పట్టుటమిన్న 5. కలం పట్టుదాం మనకు ఇష్టమైన రీతిలో జీవితాలను రాసుకుందాం 6. కలం చేపట్టు నీ స్థితిని పోగొట్టు 7. కలంతో : అవును నీ జీవితం అంతులేని మేలులతో



8. కలం చేత పట్టాలి పేదరికం పోగొట్టాలి 9. మనకోసం మనలాంటి వారి కోసం మన ముందుంది కలం 10. కలం మన జీవితపు మలుపుకు ఆయుధం 11. కలం విడవకూడదు పరీక్షలలో ప్రయత్నాలను ఆపకూడదు 12. వైఫల్యాలకు కృంగిపోవద్దు కలంతో సృజనాత్మకత ప్రతిభా ఆలోచనలను పదును పెట్టాలని మరువకూడదు 13. కలమనే ఆయుధం చేపట్టాలి గొప్ప చదువులతో మన కథను మార్చాలి 14. కలంతో వివరణాత్మకతతో,రచన శైలితో,ఆకట్టుకుందాం సత్ఫలితాలతో చదువులను



పూర్తి చేద్దాం 15. కలంతో మన పేదరిక కథ మారాలి మనలాంటోల్ల కథలు మార్చాలి 16. పేదరిక పరిస్థితులకు భయపడొద్దు చదువుతో పరిస్థితులు మారుతాయని మరవద్దు 17. ఇష్టంగా చదువుదాం కలంతో ఉద్యోగ అర్హతలకు ఎంపికవుదాం.... అంటూ యువ రచయిత కొమ్ము దానయ్య గారు తన పుట్టినరోజున ప్రజలు విద్యార్థుల మధ్య చదువులో ఆనిర్వచనీయంగా ఉపయోగపడే కలం అనే ఆయుధాన్ని అందరికీ ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు కలం అనే ఆయుధంతో ఉండే అనుబంధాన్ని,విలువను అమూల్యమైన, మాటలతో చీకటిని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులను దిశా నిర్దేశం చేస్తున్న యువ రచయిత కొమ్ము దానయ్యను ప్రజలు తెలుపుతున్న అభి నందనలు... పుట్టినరోజున శుభాకాంక్షలు.. నువ్వు మనకోసం మనలాంటి వారి ఉన్నతి కోసం, ఆనందం కోసం ,నువ్వు పుడుతూనే ఉండాలనే ఆశీర్వచనాలు...అందరి చేతిలోని కలం అనే ఆయుధాలు మధ్య చీకటిలో, వానలో కంకణాలపల్లి గ్రామంలో యువ రచయిత కొమ్ము దానయ్య కలం అనే ఆయుధంతో చేపట్టిన సభ కలం ప్రతి ఒక్కరి ఆయుధమై నిలిచింది.

## ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధిగా ఓగూరు ఏడుకొండలు నియామకం







**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 11**

బీసీ నాయకులు ఐక్యం కావాలని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బీసీ రమణ అన్నారు. పట్టణములోని అంకాలమ్మ దేవస్థానం నందు శుక్రవారం జాతీయ బిసి చైతన్య సమితి కార్యక్రమం నిర్వహించారు. పట్టణములోని బీసీ నాయకులు జాతీయ బీసీ చైతన్య సమితి నాయకులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధిగా ఓగూరు ఏడుకొండలు నియామకం నియమించడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్కన పోయిన ప్రసాద్, ఓగూరు శివ, బత్తుల నాగేశ్వరరావు, వేముల మల్లికార్జున, తాళ్లపల్లి నాగయ్య, చింతగుంట్ల వాసు, బొప్పూరి బాబు, లక్కన బోయిన మల్లయ్య, డి . చందు బీసీ నాయకులు తదితరులు నాగయ్య, వి . పాల్గొన్నారు.

## 30శాతం ఐఆర్ వెంటనే చెల్లించాలి

### - ఏపీటీఎఫ్ డిమాండ్




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 11**

నూతన ప్రభుత్వము వెంటనే 12వ పిఆర్సీ ప్రక్రియను వేగవంతం చేసి, ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతి వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కనిగిరి ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని, గత ప్రభుత్వము ఇచ్చిన 117 జీవో ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని, ప్రమోషన్స్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, గతంలో ఉన్న జీవో 53ను పునరుద్ధరించి దాని ప్రకారం హేతుబద్ధీకరణ చేపట్టాలని వారు కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలు చెల్లింపుకు చర్యలు చేపట్టాలని, సరెండర్ లీవులు, ఎపిజిఎల్ఐ లోన్లు క్లోజర్లు, పిఎఫ్ లోన్ లు, క్లోజర్లు వెంటనే చెల్లించాలని, పిఆర్సి బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలలో రెండు మాధ్యమాలు ఉండాలని, ప్రతీ హైస్కూల్ కి ప్రధానోపాధ్యాయుల పోస్ట్ తప్పనిసరిగా ఉంచాలని కోరారు. సిపియస్ ను రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలనీ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు ఒంగోలు వెంకటేశ్వర్లు, జి రామకృష్ణ, పొట్టేండ్ల మాలకొండయ్య, హజరత్ రెడ్డి, పాకల శ్రీను, యన్ వి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత రాష్ట్రమే ముద్దు

### ఎయిడ్స్ పై 8 వారాలపాటు అవగాహన
### ఎయిడ్స్ వ్యాధిని తరిమికొడతాం
### ప్రతి వ్యక్తికి అవగాహన కల్పిస్తాం
### బి.వి సాగర్ కృషి

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 11**

హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై సమాజంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి మన రాష్ట్రంలో తరిమికొట్టి 2030 నాటికి రాష్ట్రంలో ఒక్క హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కేసు నమోదు కాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు 8 వారాల పాటు, కార్యక్రమం నిర్వహించారని బివి సాగర్ అన్నారు.మొదటి వారం హెచ్ఐవి సంక్రమించే మార్గాలు,నివారణ చర్యలు 2వ వారం హెచ్ఐవి పై అనుమానాలు/ అపోహలు, 3వ వారం హెచ్ఐవి సంక్రమించే రిస్క్ అవగాహన,,సేవలు ప్రచారం 4వ వారం జాతీయ టోల్ ఫ్రీ1097 పై అవగాహన,5వ వారం సురక్షిత లైంగిక అలవాట్లు కాడోమ్ వాడకపై ప్రచారం,6వ వారం ఎస్ టి ఐ నివారణ మరియు చికిత్స,7వ వారం మద్యపానం మరియు మాదకద్రవ్యాల వినియోగం వలన కలుగు నష్టాలు ఎనిమిదవ వారం స్టిగ్మా,,వివక్షత అనే ఎనిమిది అంశాలు పై అనగా ఆగస్టు 12వ తేదీ నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు రెండు నెలలపాటు మీకు తెలుసా అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ బాపట్ల, ప్రకాశం జిల్లాల హెచ్.ఐ.వి / ఎయిడ్స్ నియంత్రణ సంస్థల సమన్వయంతో 8 వారాలపాటు హెచ్.ఐ.వి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, ప్రజలకు అవగాహన కలిగించాలన్న లక్ష్యంతో 163 అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం,ఇంటి%ళి%టికి కరపత్రాలు, గోడపత్రికలు ద్వారా అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తున్నామని హెల్ప్ స్వంచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి.సాగర్ పేర్కొన్నారు.శుక్రవారం ఒంగోలు హెల్ప్






స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 8 వారాల ఎనిమిది అంశాలు పై "మీకు తెలుసా?" ఐ. ఈ సి అవగాహన కార్యక్రమాల నివేదికను విడుదల చేశారు. ఇన్నిఅవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి, మమ్మల్ని ప్రోత్సహించి,మాకు తగు సూచనలు, సలహాలు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణసంస్థ అధికారలు కు, ప్రకాశం బాపట్ల జిల్లా కలెక్టర్లకు, ప్రకాశం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారులుకు ప్రకాశం బాపట్ల హెచ్.ఐ.వి / ఎయిడ్స్ నియంత్రణ సంస్థల క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్‌లు సయ్యద్ జాని భాష, పి.కిరణ్, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాప అధ్యక్షులు మరియు చైర్మన్ ఎన్.వి.ఎస్ రామమోహన్, వివిధ ప్రభుత్వ శాఖల జిలా, మండల గ్రామ స్థాయి అధికారులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి, పోలీస్ అధికారులకు, ప్రభుత్వ, ప్రవేటు కళాశాల యాజమాన్యాలకు, ప్రజా ప్రతినిధులకు, వైద్య అధికారులకు, కాటన్,మిర్చి, గ్రానైట్ కంపెనీల యాజమాన్యాలు ఐ. సి. టి. సి కౌన్సిలర్లకు, హెల్ప్ టి.ఐ క్షేత్రస్థాయిలో సిబ్బంది అయిన ఎ.ఎన్.ఎమ్ రాధ, ఎమ్.ఇ.ఎ బి.భార్గవ్, ఒ.ఆర్.డబ్లులు కె.దుర్గ, ఎమ్.మల్లీశ్వరి, కె.క్రిష్ణవేణి, కరుణ, శ్రావణి, రూతు మరియు పీర్ ఎడ్యుకేటర్స్ పాల్గొని నిరంతరం కృషి చేశారు. రాబోయే రోజులలో అందరి భాగస్వామ్యంతో హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ బాధితుల శ్రేయస్సు కొరకు ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు భాగస్వామ్యం చేసుకొని, విశ్రమించకుండా నిరతరం ఈ అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేసి హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చేసేందుకు కృషి చేస్తామని బి.వి సాగర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనిన వారందరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేసినారు.

# ఆడపిల్ల దేశానికి గర్వకారణం

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు... స్వరూప రెడ్డి










**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 11**

ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, వైద్య, ఆరోగ్య, పోషణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహాలు మొదలగు వాటి యందు వివక్షత పై అవగాహన పెంచడమే బాలికా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం. అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన బాలికల దినోత్సవం కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగిచారు. ప్రతి ఆడపిల్ల కళ్ళల్లోనూ ప్రకాశవంతమైన రేపటి ఆశ ఉంటుందని. భవిష్యత్తు మార్చేవారిగా, నాయకురాలిగా ఉండేలా వారిని శక్తివంతం చేద్దాం. అని పిలుపునిచ్చారు ఆడపిల్ల దేశానికి గర్వకారణం. ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుందని మహాకవి గుర జాడ చెప్పిన మాటలు అక్షర సత్యాలన్నారు. ఆడపిల్లలు మన కుటుం బానికి, సమాజానికి గుండె చప్పుడని. వారు అభివృద్ధి చెందడానికి అవసరమైన అవకాశాలను, మద్దతును అందిచాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. అమ్మాయిలు విత్తనాల వంటి వారని,. ప్రేమతో, అవకాశాలతో పెంచితే అందరికీ నీడను అందించే శక్తివంతమైన వృక్షాలుగా పెరుగుతారన్నారు. వారి ఎదుగుదలను ప్రోత్సహిద్దాం అన్నారు. తల్లిదండ్రులను ప్రేమించడంలో ఆడపిల్లలను మించిన వారు ఇంకొకరు ఉండరంటే ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పాలని తనకు వివాహం జరిగి అత్తారింటికి వెళ్లిపోయినా సరే.. తల్లిదండ్రుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం తను ఎప్పటికీ మరచిపోదన్నారు. అందుకే పెద్దలు 'కొడుకు ప్రేమ కోడలు వచ్చే వరకూ.. కూతురి ప్రేమ జీవితాంతం' అని అంటూ ఉంటారన్నారు. అయితే వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆలోచించి చూస్తే ఆడపిల్లల పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ 19 మహమ్మారి తర్వాత మానవ సంబంధాల్లో ఏర్పడ్డ సంఘర్షణల నేపథ్యంలో బాలికలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ప్రపంచవ్యాప్తంగా బాలికలు విద్య, శారీరక, మానసిక సమస్యలతో బాధపడుతున్నారని. వీటన్నంటిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలనే లక్ష్యంతో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుతున్నారన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన కథనాలను, వీడియోలను అందరితో పంచుకోవాలని ఐక్యరాజ్య సమితి ప్రజలకు పిలుపునిచ్చింద పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 19, 2011 న, అక్టోబర్ 11 ని అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ప్రకటించడానికి ఒక తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. ఈ రోజు ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి వారి మానవ హక్కులను నెరవేర్చే దిశగా వారిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించిందన్నారు. అణగారిన బాలికల హక్కుల తరఫున గొంతు కావాలనేదే ఈ రోజు ప్రాముఖ్యతయని. బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు, విద్యలో సమాన అవకాశాలు, లింగ-ఆధారిత వివక్ష, బాలికలపై హింసలేని సమాజ నిర్మాణం కోసం ఈ దినోత్సవం సందర్భంగా ప్రతినబూనాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింద వివరించారు. ఇక మన దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పిస్తూ.. ఆడపిల్లల హక్కులు, స్త్రీ విద్య, ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తూ.. ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జాతీయ బాలికా దినోత్సవం చేస్తున్నారని. బేటీ బచావో బేటీ పడావో, ఆడపిల్లను రక్షించాలి అనే వివిధ ప్రచారాలు, కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఏడాది "" గర్ల్స్ విజన్ ఫర్ ద ఫ్యూచర్ "అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుతున్నారని. బాలుర నిష్పత్తితో పోల్చుకుంటే, బాలికల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతుతుందని వారిపై లైంగిక వేధింపులు కూడా పెరుగుతున్నాయి. ఫలితంగా భవిష్యత్ లో వారి సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. సావిత్రి బాయి పూలే వంటి వారు బాలికా విద్యకై ఎనలేని కృషి చేశారని. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బాలికల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని. అయితే ఇవి క్షేత్ర స్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. వీటిని మరింత పటిష్టంగా అమలు. అదే విధంగా బాల్య వివాహాలని నియంత్రణ చేయాలని. బాలికా విద్యను ప్రోత్సహించాలని. వారికి కరాటే వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి చెప్పాలన్నారు. యుక్త వయసులో వచ్చే మార్పులు తెలియజెప్పాలని. అప్పుడే వారి జీవితాల్లో వెలుగు జాడలు కన్పిస్తాయని పేర్కొన్నారు.

## మహిషాసుర వర్ధినిగా అలంకరణలో కన్యకా పరమేశ్వరి



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 11**

బెస్తవారిపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల్లో భాగంగా 9 వ రోజు అమ్మవారిని మహిషాసురవర్ధిని అలంకరణలో దర్శనమిచ్చారు. బేస్తవారిపేట పట్టణంలోని భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్షణ స్వామి గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కా కుమార్, ఉపాధ్యక్షులు గర్రె రంగయ్య, కోశాధికారి శ్రీరామ్ సత్యం, యువజన సంఘం అధ్యక్షులు జగదీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మహిసురవర్ధ్ని శరన్నవరాత్రి ప్రత్యేక పూజలు



**వేటపాలెం, అక్టోబర్ 11,పెన్ పవర్:**

వేటపాలెం మండలం, ఆణు మల్లి పేట శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద, దేవీ నవరాత్రుల్లో భాగంగా, శ్రీ బతకమ్మను 9వ రోజు అత్యంత అద్భుతంగా, అలంకరణ చేసి, ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిషాసుర మర్ధిని స్తోత్రం పారాయణ చేస్తూ, ప్రత్యేకంగా శుక్రవారం కావడంతో, మహిళ లు ఎంతో భక్తి శ్రద్ధలతో, అమ్మ వారికి, పొంగళ్లను నివేదించి, అమ్మవారిని కొలిచారు. ఈ సందర్భంగా వేటపాలెంలోని పెద్ద వారిని, సుహాసినిలుగా కొలుచుకుని, వారికి పాద పూజ చేసి,ఎంతో సంతోషంతో పసుపు కుంకుమ అందజేశారు. తదుపరి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్ర మంలో చుండూరు రాజ్యలక్ష్మి, ప్రత్తి అనంతలక్ష్మి, కోడూరు రాజేశ్వరి, స్రవంతి, పెనుగొండ సత్యవాణి, కోమలి దేవి, ఆత్మ కూరి లత మౌనిక, ప్రత్తి పుణ్య వతి, కోడూరి ధనలక్ష్మి , దుడ్డు ధనలక్ష్మి, దొగుపర్తి ధనలక్ష్మి, జవ్వాజి లక్ష్మీ , పొన్నూరు మల్లిక తదితర మహిళలు పాల్గొన్నారు.

# జిఓ నెంబర్ 177రద్దు చేయాలి

## జన విజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు




**చీరాల, అక్టోబర్ 11,పెన్ పవర్**

తెలుగుమీడియం రద్దు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన, జిఒ నెంబర్ 117 ని రద్దు చేయాలని, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్‌జిఒ భవన్ లో, శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న జిల్లా స్థాయి చెకు ముకి ప్రతిభా పరీక్ష, దేశాయి పేట ఉన్నత పాఠశాల్లో నిర్వ హించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచిన విద్యార్థులు,నవం బర్ 9,10తేదీల్లో విశాఖపట్నం లో జరిగే, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సమా వేశంలో విద్య, వైద్యం, సాం స్కృతిక, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజి, ఆరోగ్యం వం టి అంశాలపై చర్చించారు. ఆ యా రంగాల జిల్లా కన్వీనర్లను ఎన్నుకున్నారు. నూతన విద్యా విధానం వలన, ప్రాథమికవిద్య ను ఉన్నత పాఠశాల్లో విలీనం చేసిన కారణంగా, బడిమానేసే విద్యార్థులు పెరిగారన్నారు. తెలుగు మీడియం లేనందున, విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు.జీవో 117 రద్దు చేయాలని కోరారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. రాబోవు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు, అందరూ బాధ్యత వహించాలన్నారు. పాఠశాల్లో విద్యార్థులకు, గుర జాడ అప్పారావు వంటి కవుల రచనలపై శిక్షణ ఇచ్చి, దేశభక్తి భావాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై. భాస్కరరావు, తంగా శ్రీని వాసరావు, కోశాధికారి మా ల్యాద్రి, డి.నారపరెడ్డి, శ్రీనివా సరావు, రంగారావు, హరిబా బు, దక్షిణామూర్తి, శివన్నారా యణ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాల పరమేశ్వరి





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 11**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అంకాల పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి వేడుకల్లో భాగంగా 9వ రోజు అయిన శుక్రవారం నాడు అంకాల పరమేశ్వరి దేవి మహిషాసుర మర్దని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు దేవస్థాన ప్రధాన పురోహితులు వెంకటరమణ శర్మ వేద మంత్రోచ్ఛారణల తో పూజ అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు సిహెచ్ భరత్, రమ్య, టి శ్రీనివాస్ రెడ్డి, ప్రసన్న, టి పోల్దాసు, సుభాషిని, జి శ్రీను, ఆదిలక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానంలో ఏర్పాట్లను బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత విజయలక్ష్మి, శ్రీనివాస రావు లు పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఎన్ దిబ్బారెడ్డి, మేకల వెంకట్రావు, కే రవి కుమార్ రెడ్డి, మద్దుల లక్ష్మీ కుమారి, అచ్యుత బాలయ్య, కే మన్మోహన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తోపాటు భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గిద్దలూరు పట్టణ ప్రజలకు శుక్రవారంనాడు బంపర్ ఆఫర్



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 11**

గిద్దలూరు నగర పంచాయతీ ప్రక్కన గల పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద శుక్రవారం సాయంత్రం 5గంటలకు టమోటాలు-%దివీ%50/- ఉల్లిగడ్డలు-%దివీ% 35/- నూనె-%దివీ% 124/-లకు ప్రభుత్వం నిర్దేశించిన రెట్లకు పై వస్తువులు అమ్మువిధముగా ఏర్పాట్లు చేశారు ఈ అవకాషాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోన్నారు గిద్దలూరు మండల తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి , గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ దేవుండ్ల వెంకట దాసు గిద్దలూరు నగరపంచాయతీ చైర్పర్సన్ పాముల వెంకటసుబ్బయ్య , వార్డ్ కౌన్సిలర్స్, కోఆప్షన్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి – సీఐ ఖాజావలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 11**

దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచాను విక్రయించే విక్రయదారులు తప్పనిసరిగా సంబంధిత అనుమతులు తీసుకోవాలని కనిగిరి సీఐ ఖాజావలి అన్నారు. శుక్రవారం సీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ బాణాసంచా విక్రయించే వ్యాపారులు ముందస్తుగా పోలీస్, అగ్నిమాపక శాఖ, మున్సిపాలిటీ నుంచి సంబంధిత అనుమతులు తీసుకోవాలని, ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఇళ్ళ వద్ద బాణాసంచాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగకు ముందే ముందస్తుగా బాణాసంచాను తీసుకొని వచ్చి గూడెంలలో, గృహాలలో భద్రపరచుకుంటే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. దీపావళి పండుగ సమయంలో దుకాణాలను ఏర్పాటు చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకొని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎస్సై శ్రీరామ్, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాచండిదేవి అలంకరణతో భక్తులకు దర్శనం





**పెన్ పవర్, పెద్ద దోర్నాల అక్టోబర్ 11**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవినవరాత్రి ఉత్సవాల లో సందర్భంగా శ్రీ మహా చండీ దేవి అలంకారంతో శుక్రవారం దర్శనం భక్తులకు ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహా చండి అనుగ్రహం కోసం అనేకమంది భక్తులు అమ్మవారిని సందర్శించుకుంటున్నారు. ఆలయ అర్చకులు బి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలిక మరియు మహాకాళి నిజానికి భిన్నమైనవి అమ్మవారు రూపభేద అవతారం. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .దర్శించుకున్న భక్తులకు ఆమె కరుణ కురిపిస్తుంది. ఈరోజు అమ్మవారిని దర్శిస్తే మంచి జరుగుతుంది అని భక్తుల నమ్మకం. పూజ కార్యక్రమాలు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బాబా పుణ్యతిధి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 11**

పట్టణంలోని శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానంలో విజయదశమి ( బాబా పుణ్య తిధి ) సందర్భముగా శుక్రవారం మహర్ణవమి సందర్భంగా ఆలయములో ఉదయం స్వామివారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉభయ కర్తలు శ్రీచక్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదములు వితరణ జరిగినది. ఉభయదాతలకు ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. చండీ హోమం పూజా కార్యక్రమంలో ఆలయ పూజరు మణికంఠ స్వామి, ప్రిన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, అంగులూరి చిన చెంచులు, మండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బాబా భిక్షా కార్యక్రమంలో శ్రీసాయి మహిళా సేవా బృందం పాల్గొన్నారు.



# పార్వతీదేవి అలంకారంతో దర్శనమిచ్చిన వాసవి మాత

**కుంకుమార్చన పూజలో పాల్గొన్న ఆర్యవైశ్య దంపతులు -సాయంత్రం హోమం ,పూర్ణాహుతి నిర్వహణ**

**పార్వతీ దేవి అలంకారానికి పట్టుచీరే పూలు సమర్పించిన రంగ సాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకులు కీర్తిశేషులు పోలేపల్లి సత్య రంగయ్య, ఆయన ధర్మపత్ని లక్ష్మీదేవి, కుమారులు, కోడళ్ళు.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 11**

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని కొమరోలు లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం వాసవి మాత పార్వతీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం సుప్రభాతం, మేలుకొలుపు కార్యక్రమాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి .మధ్యాహ్నం ఆలయంలో నిర్వహించిన కుంకుమార్చన పూజలో ఆర్యవైశ్య దంపతులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు



.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు .సాయంత్రం ఆలయంలో నిర్వహించిన హోమం, పూర్ణాహుతి కార్యక్రమానికి మరియాల నారాయణస్వామి, సుకన్య దంపతులు హోమం దగ్గర కూర్చొని పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారిని పార్వతి దేవి అలంకారంతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పార్వతి దేవి అలంకారానికి అవసరమైన పట్టుచీరను, పూలను కొమరోలు పట్టణంలోని రంగసాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకులు కీర్తిశేషులు పోలేపల్లి సత్య రంగయ్య, ఆయన ధర్మపత్ని లక్ష్మీదేవితో పాటు కుమారులు రంగ జయకృష్ణ ,రంగ ప్రవీణ్, రంగ సందీప్, కోడళ్ళు సమర్పించారు. సాయంత్రం నిర్వహించిన పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాలను వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు తుమ్మల తుమ్మలపెంట వెంకటరమణ ,ఉపాధ్యక్షులు తాళ్లపల్లె వెంకట సుధాకర్ రావు, పోలేపల్లి ప్రసాద్, కోశాధికారి పోలేపల్లి ప్రవీణ్ కుమార్, కార్యదర్శులు మిట్టపల్లి రమేష్ బాబు, బుధవారపు వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి గర్రె సత్యనారాయణ, సాధు వెంకట గుప్తా తదితరులు పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను హరి కుమార శర్మ రామకృష్ణ శాస్త్రి తోపాటు పలువురు వేద పండితులు నిర్వహించారు. కాగా గురువారం దుర్గాష్టమి సందర్భంగా వాసవి మాతను



మహిషాసుర మర్దని దేవి అలంకారంతో అలంకరించి భక్తులు దర్శన భాగ్యం కల్పించారు. వాసవి మాతను మహిషాసుర దేవి అలంకారం తో అలంకరించేందుకు అవసరమైన పట్టుచీరను పద్మనాభుని నరసింహారావు, శ్రావణి దంపతులు సమర్పించగా, పూలను విశ్రాంత ఉపాధ్యాయుడు మరియాల వెంకట సత్యనారాయణ ,ఆయన ధర్మపత్ని కీర్తిశేషులు రాజ్యలక్ష్మి సమర్పించారు. గురువారం రాత్రి నిర్వహించిన మహిషాసుర మర్దిని కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆ సందర్భంగా విగ్నేశ్వరుడు, పార్వతీదేవి ,పరమేశ్వరుడు తదితర దేవతామూర్తుల అలంకరణలతో నిర్వహించిన వేషధారణలో ఆకట్టుకున్నాయి. రాత్రి 1:00 సమయంలో మహిషాసుర మర్దని కార్యక్రమం నిర్వహించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. కొమరోలు పార్వతి దేవి అలంకారంతో దర్శనమిస్తున్న వాసవి మాత ఆలయంలో నిర్వహిస్తున్న హోమం పూర్ణాహుతి కార్యక్రమం ఆకట్టుకున్న దేవతామూర్తులు వేషధారణలు.

# మహిళలు పురుషులతో పోటీపడాలి






**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 11**

అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా రామ్ నగర్ లోని చైతన్య స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి పాల్గొన్నారు.ఈ సంవత్సరం గాల్స్ మిషన్ ఫర్ ది ఫ్యూచర్ అనే కార్యక్రమం ద్వారా బాలికలకు రక్షణ కల్పిస్తామని అన్నారు.మహిళలు పురుషులతో పోటీపడి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా జిల్లాలోని బాలికలకు బంగారు భవిష్యత్తు ఉండేలా జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారని ఆమె అన్నారు.దేశంలో బాలికల నిష్పత్తి పెరగాలని,బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ప్రారంభించారని బత్తుల పద్మావతి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను బాలికలు మహిళలు అందిపుచ్చుకొని బంగారు భవిష్యత్తుగా మార్చుకోనేలా ప్రధానమంత్రి రూపకల్పన చేశారని ఆమె తెలియజేశారు.నర్సింగ్ చదివే విద్యార్థినిలు వైద్యునికి అనుగుణంగా ఉన్న చట్టాలను అవగాహన చేసుకుని పిసీపీ నాట్ యాక్టును తెలుసుకొని గర్భంలో ఉన్న శిశువు ఆడ మగ భేదాలు లేకుండా సమాజంలోని ప్రజలను చైతన్య పరచాలని ఈ విషయంలో నర్సింగ్ చదివే విద్యార్థులు కీలకంగా ఉండాలని బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్ర మాట్లాడుతూ మంచి విద్యను అందిపుచ్చుకొవాలని,విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తు అందిపుచ్చుకోవచ్చని,విద్యార్థి దశలో సైబర్ నేరాలకు మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.జిల్లా బాలల సంరక్షణ అధికారి దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను ఛేదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ బాలల సంరక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కొమరోలు చౌక ధర దుకాణాన్ని ప్రారంభించిన టిడిపి నేత**

**ముత్తుముల సంజీవరెడ్డి, డిప్యూటీ తాసిల్దారు వెంకటయ్య తదితరులు**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 11**

మార్కెట్లో నిత్యవసర వస్తువులు, కూరగాయ ధరలు ఆకాశాన్ని అంటుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని కొమరోలు లో శుక్రవారం ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించారు. మార్కెట్లో టమోటాలు కిలో 80 రూపాయలు, ఉల్లిపాయలు కిలో 60 రూపాయలు, వంట నూనెలు సన్ఫవర్ ఆయిల్ లీటర్ ప్యాకెట్ 138రూపాయలు ,పామ్ ఆయిల్ ప్యాకెట్ 124 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు ,దీనితో పేదలు, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారికి సరసమైన ధరలకు కూరగాయలు నిత్యవసర వస్తువులు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ గ్రామాన చౌక దుకాణాలను ప్రారంభిస్తున్నది. అందులో భాగంగా కొమరోలు లోని నాలుగు రోడ్ల కూడలిలో శుక్రవారం చౌక ధరల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొమరోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ముత్తుముల సంజీవరెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య పాల్గొని చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ టమోటా కిలో 50 రూపాయలు, ఉల్లిపాయలు కిలో 35 రూపాయలు, సన్ఫవర్ ఆయిల్ ప్యాకెట్ 124,పామ్ ఆయిల్ ప్యాకెట్ 110చొప్పున విక్రయించే విధంగా ధరలు నిర్ణయించామని వారు తెలిపారు. కావున పేదలు చౌక దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కోరారు. మార్కెట్లో పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేస్తున్నదని, అందువల్ల పేదలు, నిరుపేదలు చౌక ధర దుకాణాల ద్వారా తక్కువ ధరలకు లభించే వస్తువులను కొనుగోలు చేసి జీవనం సాగించాలని కొమరోలు టిడిపి సీనియర్ నేత ముత్తు సంజీవరెడ్డి తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు 3.విఆర్ఓ రమణారావు ,గ్రామ సచివాలయాల సిబ్బంది ,కొమరోలు పట్టణ టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి ,టిడిపి నేత చలి చీమల శ్రీనివాస చౌదరి, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన యారవ శ్రీనివాసులు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 11**



మండల ప్రజలందరికి టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు చేడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నం గా జరుపుకునే పండుగ విజయదశమి అని ఈ విజయదశమి పండుగా ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలి అని సుఖ శాంతులతో అష్ట ఐశ్వరలతో ప్రజలందరు వర్ధిల్లాలి అని యారవ శ్రీనివాసులు అకాంక్షించారు.

## మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన యాదాల వెంకట సాయి కిరణ్



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 11**

మండల ప్రజలందరికి యాదాల వెంకట సాయి కిరణ్ విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు చేడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నం గా జరుపుకునే పండుగ విజయదశమి అని ఈ విజయదశమి పండుగా ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలి అని సుఖ శాంతులతో అష్ట ఐశ్వరలతో ప్రజలందరు వర్ధిల్లాలి అని యాదాల వెంకట సాయి కిరణ్ అకాంక్షించారు.

## విజయ దశమితో ప్రజలకు విజయం చేకూరాలి

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 11**

సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని,చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, నాగులుపులపాడు జేసిఎస్ ఇన్చార్జి కుమ్మరి సుధాకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బత్తుల ప్రసన్న,వైసీపీ సీనియర్ నాయకులు దుడ్డు వినోద్, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు,చెడు పై విజయం సాధించడమే విజయదశమి అని అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయదుందిభీ మోగించాలని,ఆ దుర్గామాత కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ, రైతులు విద్యార్థులు మహిళలు నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా కూటమి నేతలు పని చేయాలి-బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 11**

త్వరలో జరిగే ఉమ్మడి గుంటూరు మరియు కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ - ఎన్నికల లో ఎన్డీయే కూటమి బలపరిచిన మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే ధ్యేయంగా పని చేయాలి అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు శుక్రవారం బాపట్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఉన్నత విద్య వంతులు అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గా పోటీలో దించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్



కల్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2021 నాటికి డిగ్రీ పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు ఇందుకు స్థానిక పార్టీ నాయకులు తమ వంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ - ఏయస్ రామకృష్ణ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి,టిడిపి జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు , రాష్ట్ర కమిటీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ జనసేన నాయకులు తులసి కుమారి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,తానికొండ దయా బాబు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల ఆధ్వర్యంలో లోకేష్ ను కలిసిన సోమినేని రవీంద్ర



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్రమంత్రి నారా లోకేష్ ను తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు సోమినేని రవీంద్ర శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. రవీంద్ర ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తో కలిసి లోకేష్ ను కలిశారు. లోకేష్ ను కలవడం ఆనందంగా ఉందని రవీంద్ర అన్నారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి దామచర్ల జనార్ధన్ తోనే సాధ్యమని రవీంద్ర అన్నారు. అంతకుముందు నారా లోకేష్, దామచర్ల జనార్ధన లకు సోమినేని రవీంద్ర దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయదశమి శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

రాష్ట్రంలోని ప్రజలందరికీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటనలో ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని, జగన్మాత ఆశీస్సులతో అందరూ సిరి సంపదలు,అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండి దుష్ట శక్తులపై విజయం సాధించి విజయవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించే శక్తియుక్తులు ప్రసాదించాలని, ఈ విజయదశమి అందరికి ఎనలేని విజయాలు అందించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అభిలషించారు.

## చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్


*- కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించడానికి వెనుకాడ వద్దని తెలిపిన జిల్లా ఎస్పీ*



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 11**

పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి సిబ్బంది తన కుటుంబ సభ్యులేనని వారికి ఏ కష్టం వచ్చినా ఆకష్టం తీర్చడానికి నేనున్నానంటూ గొప్ప హృదయాన్ని చాటుకున్నారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్. పెద్ద చెర్లోపల్లి పోలీస్ స్టేషన్లో బి. రవికుమార్ ( పీసీ 2637) అనే కానిస్టేబుల్ గత 3 సం'ల నుండి విధులు నిర్వర్తిస్తు ప్రస్తుతం కనిగిరి టౌన్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఈనెల 8 తేదిన ట్రాఫిక్ లో విధులు నిర్వహిస్తూ అకస్మాత్తుగా రోడ్డు పక్కన పడిపోవడంతో పక్కనే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మరియు కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ వెంటనే స్పందించి కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా హై బీపీతో మెదడులో బ్లడ్ క్లాట్ అయినట్లు స్పృహలో లేకుండా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు కిమ్స్ లో జాయిన్ చేయడం జరిగింది. శుక్రవారం కానిస్టేబుల్ యొక్క యోగక్షేమాలను ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి వైద్యులను అడిగి తెలుసుకుని మంచి చికిత్స అందించి అతను త్వరగా కోలుకోనే విధంగా చూడాలని హాస్పిటల్ యాజమాన్యనికి సూచించారు. అక్కడ బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, మీకు పోలీస్ శాఖ అండగా ఉందని భరోసా కల్పించారు. వైద్య చికిత్సలు, ఇతర ఏ అవసరం ఉన్న ఏ సహాయం కావాలన్నా ఏ సమయంలోనైనా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని పోలీస్ అధికారులకు ఆదేశించారు.


## వాసవి కన్యకాపరమేశ్వరమేశ్వరిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల దంపతులు





**గిద్దలూరు,పెన్ పవర్, అక్టోబర్ 11 :**

గిద్దలూరు పట్టణంలోని శ్రీమత్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవ నవరాత్ర మహోత్సవాల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల శుక్రవారంనాడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, పూర్ణకుంభంతో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భాజభజంత్రీల సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ల వేదపండితులు శేషవస్త్రం బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని అమ్మవారిని కోరున్నామన్నారు.



## ఎస్ఐ ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**పొన్నలూరు పెన్ పవర్, అక్టోబర్ 11**

పొన్నలూరు మండలం పోలీస్ స్టేషన్ నందు ఎస్ ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన కె.అనుక్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలను కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కు సాలువ కప్పి పూల బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు తురక మాల్యాద్రి, అన్నవరపు క్రాంతి కుమార్, పత్తిపాటి మాధవరావు, మద్దాలి మహేంద్ర, దాసరి రాము, గుర్రం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో ఇరవై ఐదు లక్షల రూపాయలతో ధనలక్ష్మీ అలంకారంలో అమ్మవారు



**పెన్ పవర్,, అక్టోబర్ 11,**ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక తేరుబజార్ నందు గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం లో దేవీ శరన్నవరాత్రుల లో భాగంగా అశ్వయుజ శుద్ధ నవమి ని పురష్కరించుకొని శుక్రవారం ఇరవై ఐదు లక్షల రూపాయలను అలంకరించిన ధనలక్ష్మీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.ఈ సందర్బంగా పెద్దఎత్తున పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జంతువుల వేట కై పంటపొలాలకు కరెంట్ వైర్లు అమర్చితే చర్యలు.

**సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ.**

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 11:** అటవీ జంతువుల వేట కోసమై పంట పొలాల్లో కరెంట్ వైర్లు అమర్చితే చట్ట పరమైన చర్యలు తీసుకోవటం తప్పదని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటరమణ అన్నారు. కొయ్యూరు మండలం చీడిపాలెం లో స్థానికులతో సి ఐ శుక్రవారం సమావేశమై విద్యుత్ వైర్ల అమరిక, గంజాయి అక్రమ రవాణా, సారా తయారీ పై ప్రజలకు అవగాహన పర్చారు. కొన్నాళ్ళు గా ఏజెన్సీ లో చట్ట వ్యతిరేకంమైన గంజాయి పంట వేసినా, గంజాయి అక్రమ రవాణా కు పాల్పడినా చర్యలు తీసుకోవటం తప్పదని హెచ్చరిక చేస్తున్న నేటికీ మారుమూల గ్రామాలలో గంజాయి రవాణా కు సహకరించటం మనలేదని అన్నారు. కేవలం వెయ్యి రూపాయలకు ఆశా పడి పదేళ్లు పాటు జైలు పాలవటం తో, ఆతని పై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులు పరిస్థితి ఏంటానేది అర్ధం చేసుకోపోవటం పట్ల సి ఐ వారందరికీ కొందరు వ్యక్తులు అన్యాయం గా ఇరుకుని శిక్ష అనుభవిస్తున్న వారిని గుర్తు చేశారు. ఇప్పటికైన గంజాయి పంట వేయటం, అక్రమంగా రవాణా చేసేందుకు మానుకోవాలని సూచనలు చేశారు. అలాగే ప్రస్తుతం వ్యవసాయం సీజన్ కావటం తో అటవీ జంతువుల వేట కోసమే ఏజెన్సీ లో విరివిగా విద్యుత్ వైర్లు అమర్చి వేటడం చేస్తున్నారని దీని



వల్ల జంతువుల బలి కావటం కన్నా ముందు మనుషులు ప్రాణాలు పోతున్నాయని అలాంటి అక్రమ విద్యుత్ వాడకం ఎవరైనా చేస్తే కేసులు పెట్టి శిక్షించటం తప్పదని సి ఐ హెచ్చరిక చేశారు. ఈ అవగాహనా కార్యక్రమం లో ఎస్ ఐ నాగార్జున్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# కొయ్యూరు కనక దుర్గ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ.




**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 11:** కొయ్యూరు శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. తొమ్మిదవ రోజు మహిశాస్త్రి మదిని తల్లి రూపంలో భక్తులు వస్త్రా ధారణ జరిపి అమ్మవారిని వందలాదిగా తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయం వద్ద మహిళాలు కుంకుమ పూజలు జరిపారు. నవరాత్రులు పురస్కరించుకొని ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఆలయ కమిటీ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, నవరాత్రుల నిర్వాహకులు అనిశెట్టి చిరంజీవి, మేడబోయిన చిన్న, సర్పంచ్ బాలరాజు, ఏ. నాగేశ్వరావు, రాజేష్, వీరయ్య, దేముడు, కిరణ్, రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ ఉన్న ప్రయోజనం సున్నా - సర్పంచ్ కేలేబు కుమారి







**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పుల వాడ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి హాయంలో డ్రైనేజీ నిర్మించాలని, అయితే డ్రైనేజీ నిర్మాణంలో మురుగునీరు పారటానికి అనువుగా లేకపోవడంతో వర్షం పడినప్పుడల్లా డ్రైనేజీ అంతా మట్టితో కూరుకు పోతుందని స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి తెలిపారు. దీనివల్ల గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పనుల పైన అధికారులు స్పందించి మురుగునీరు పారే విధంగా మురుగు కాలువ స్లోప్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని లేకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. అలాగే గవదగూడా గ్రామంలో జీపిఎస్ రోడ్డు కొరకు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి 400 మీటర్లు మంజూరు అయ్యిందని సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు వేయటం మర్చిపోయారని,ఎం బుక్ కూడా రికార్డు చేయడం జరిగిందని అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు వేయటానికి సహకరించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

# డిగ్రీ విద్యార్థులు పరుగుపందెంలో మొదటి స్థానం.




**అరకులోయ పెన్ పవర్ 11** :రాజమహేంద్రవరంలో అక్టోబర్ 4,5,6, తేదీల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిస్ట్రిక్ట్ జూనియర్ అత్తల్టిక్స్ ఛాంపియన్షిప్ విభాగంలో అరకులోయ డిగ్రీ విద్యార్థులకు పరుగుపందెంలో మొదటి స్థానం లభించింది. వీరిలో శెట్టి.లోహిత్ 200 మీటర్స్ పరుగు పందెంలో కేవలం (22.47 సెకండ్స్ ) లలో పూర్తి చేసి మొదటి స్థానంలో గెలిచారు, అలాగే 400 మీటర్ల పరుగు పందెంలో (50 సెకండ్ల )లో పూర్తి చేసి మొదటి స్థానం లో గెలిచారు. టీ. గోపాల కృష్ణ లాంగ్ జంప్ లో (6.81) మీటర్లు మొదటి స్థానంలో నిలిచారు. అక్టోబర్ 17,18,19 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అతేల్టిక్స్ ఛాంపియన్షిప్ పోటిల్లో పాల్గొంటారని కళాశాల యాజమాన్యం తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్, స్పోర్ట్స్ ఇంచార్జి పి.నాగబాబు,కళాశాల ఫిసికల్ డైరెక్టర్ అప్పారావు, అభినందనలు తెలిపారు.

## విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు

- గంజాయి సాగు, రవాణా, విక్రయాలు చెస్తే చర్యలు తీసుకుంటాం
- ముంచంగిపుట్టు ఎస్ఐ కే రవీంద్ర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 11.** విద్యుత్ తీగలు అమర్చి జంతువులకు, మానవాళికి హాని కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ముంచంగిపుట్టు మండల ఎస్సై కే రవీంద్ర అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల మారుమూల బాబుసాల పంచాయితీ, గాజులబంధ,మొండిగుమ్మ, కాంద్రంగివలస గ్రామాలలోపర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. జనసంచారం లేని ప్రదేశాలలో వ్యవసాయ భూముల్లో, అటవీ భూములలో అక్రమంగా అనధికారంగా విద్యుత్ తీగలు అమర్చి జంతువులకు, మానవాళికి హాని కలిగించి మరణానికి దారి తీస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రజలు గంజాయి సాగు చేసిన, విక్రయించిన, రవాణా చేసిన చట్టరీత్య నేరమని, ఎవరైనా ఈ నేరానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు గంజాయి సాగు కాకుండా జీవనోపాధికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. గంజాయి సాగు, విక్రయాలు, రవాణా వినియోగం వల్ల విధించే శిక్షలు, ఎదుర్కొనే న్యాయపరమైన చిక్కులను ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.

## బదిలీపై వెళ్తున్న సెక్రటరీ,గ్రేడ్ 5 సెక్రటరీ కి సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీలో డి డి ఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అరుణ్ కుమార్, గ్రేడ్ 5 సెక్రటరీగా విధులు నిర్వహించిన సూర్య ప్రకాష్ పడాల్ లను స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ , వైస్ ఎంపీపి లోత దేవుడు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. వారు పంచాయితీలు చేసిన సేవలను గుర్తు చేసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జడుమూరులో అందుబాటులోకి మంచినీటి సౌకర్యం





**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ చిన్న జడుమూరు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని గ్రావిటీ ద్వారా వస్తున్న నీటికి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగింది. శుక్రవారం స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, డి డి ఓ సెక్రెటరీ అరుణ్ కుమార్ చేతుల మీదుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన మంచినీటి సౌకర్యానికి సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మంచినీటి సౌకర్యం లేక ఇన్నాళ్లు చాలా ఇబ్బందులు పడ్డామని అనేక వ్యాధులకు గురికావాల్సి వచ్చేదని ఇకపై నుండి కొంతవరకు సురక్షిత నీరు అందుతుందని గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ పావని, గ్రామ పెద్దలు దేశగిరి కృష్ణారావు, వలసన్న పడాల్, లింగమూర్తి, కూటమి నాయకులు డీ.చిట్టి బాబు, ఎల్ రాజారావు, దేశగిరి గోవింద్, సంజీవ్, ఊలం బాబురావు, ఎల్.గంగరాజు, యోగ కోచ్ ఊలం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.